# చిరునవ్వు వెల ఎంత?

## కౌకౌని కమల

"డియర్ ఫ్రెండ్ మంజులా!

మా కంపెనీలో ఉద్యోగం కోసం నువ్వు పంపిన అప్లికేషన్ చూశాను. నువ్వు పర్సనల్‌గా నాకు వ్రాసిన ఉత్తరం కూడా అందింది.

మనం కలుసుకుని ఆరు సంవత్సరాలు అయ్యింది కదూ?

ఒక విధంగా మన పాత పరిచయాన్ని గుర్తు చేస్తూ నువ్వు నాకు ఉత్తరం వ్రాయటమే మంచిది అయ్యింది లేకపోతే నీ 'అప్లికేషన్' చూసి వేరే ఎవరో 'మంజుల' అనుకుని వుండేవాడిని కదా?

ఏది ఏమైనా నిన్ను తిరిగి ఇలా కల్సుకుంటున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది.

నేను ఇప్పుడు ఎంత 'హోదా'లో వున్నా ఒకప్పుడు మనిద్దరం క్లాసు మేట్సుమి ఆ విషయం నేను ఇంకా మరిచిపోలేదు ఎప్పుడైనా నువ్వు

ఏ మాత్రం అవకాశం వున్నా మా కంపెనీలో నీకు ఉద్యోగం వచ్చేలా తప్పకుండా ప్రయత్నిస్తాను

ఇంటర్వ్యూస్ బహుశా వచ్చేవారంలో వుండొచ్చు

ఈ లోగా నువ్వు ఆఫీసుకి రావటం ఉభయులకీ అంత మంచిది కాదు

రేపు సాయంత్రం ఐదున్నరకు నాకు ఎన్ని పన్లు వున్నా తీరిక చేసుకుని మా క్వార్టర్స్‌కు వస్తాను నువ్వు అక్కడికి వస్తే మిగతా విషయాలు వివరంగా మాట్లాడుకోవచ్చు

ఒకప్పటి నా స్నేహితురాలికి ఇప్పుడు నేను సహాయపడగల స్థితిలో వున్నందుకు ఎంతగానో ఆనందిస్తున్నాను.

విత్ బెస్ట్ విషెస్...

ఆనందకుమార్"

**తక్షణం తమకి న్యాయం జరిగేలా చూడాలని, ప్రిన్సిపాల్‌గారు ఆ చర్య తీసుకోనిచో వి. డి. ఒ. కి కలెక్టరుకి, ఆ రిపోర్టులు పంపిస్తామని, స్థానికంగా వున్న విద్యార్థినుల్ని కూడేసుకుని స్ట్రయిక్ చేస్తామని చెప్పారు.**

జ్ఞాపకం వస్తే... ఈ పాటికి నువ్వు చక్కగా చక్కగా పెళ్ళి చేసుకుని హాయిగా వుండి వుంటావని అనుకునేవాడిని

కానీ...

మీ నాన్నగారు యాక్సిడెంటులో చనిపోయారని, మీ కుటుంబం బరువు బాధ్యతలు నీ భుజస్కంధాలపై పడ్డాయని గత మూడు సంవత్సరాలుగా ఎంత ప్రయత్నించినా మంచి నిలకడైన ఉద్యోగం దొరకలేదని వ్రాశావు.

నీ పరిస్థితికి నా మనసంతా కలతపడింది. ప్రస్తుతం మా కంపెనీలో ఉన్న పోస్టులు మూడు. కాని అప్లికేషన్లు రికమెండేషన్లు కూడా వేల సంఖ్య మీదే వున్నాయి

* * *

ఉత్తరం చదువుకున్న మంజుల హృదయం సంతోషంతో అంతెత్తున కెరటంలా ఎగసిపడింది

ఉద్వేగంతో గుండె ఒక్క క్షణం ఆగి తిరిగి రెట్టింపు వేగంతో కొట్టుకోసాగింది

కొద్దిసేపు మాటలు రానట్లు మనసు మూగపోయింది

కనురెప్పలకుట్లోంచి విచ్చిన కన్నీళ్లు ముత్యాల్లా తెగి చెక్కిళ్ల మీద జారాయి

ఇది నిజమా?

కల కాదు కదా?

అతను తనకి నిజంగా ఉద్యోగం వేయిస్తాడా?

భగవంతుడు ఇన్నాళ్ళకి కనికరించి తన ఆనందకుమార్ రూపంలో తన కష్టాలను గట్టెక్కించబోతున్నాడా?

మంజుల తనలో చెలరేగే ఆనందోద్వేగాన్ని పట్టలేక విప్పిన దోసిట్లో ముఖం దాచుకుంది

దుఃఖంతో ఆమె గుండె వెక్కివెక్కింది

నిండుకున్న కన్నీళ్లలోంచి "గతం" దాదాగా కదిలింది

* * *

"మంజుల" పేరుకి తగినట్లే మనోహరంగా వెన్నెల్లా చల్లగా హాయిగా వుంటుంది ఆమె రూపం

ఆరు సంవత్సరాలు వెనక్కి వెడితే ఆనందకుమార్ ఆమెకి డిగ్రీలో క్లాసుమేటు.

ఆ రోజుల్లో అతను చాలా అల్లరిగా ఆకతాయితనంగా ఉండేవాడు ఆగర్భ శ్రీమంతుల కుటుంబంలోంచి వచ్చాడు తాతగారు మాజీ రాజకీయ నాయకుడు మేనత్త పెద్ద సోషల్ వర్కర్ తండ్రి పెద్ద బిజినెస్ మాగ్నెట్టు.

డబ్బుకి విలువకునివ్వని లోటుకాని కుటుంబంలోంచి వచ్చాడు ఆనంద్. ఆ దర్పం అంతా అడుగు అడుగునా అతని ప్రవర్తనలో కనిపించేది.

అతను నామకహా కాలేజీకి వచ్చేవాడు కాని ఏవేళా మోటారు వాహనాల మీద తిరుగుతూ ఫ్రెండ్సుతో పిక్నిక్‌లు, పార్టీలు సినిమాలు ఎంజాయ్ చేసేవాడు. అతని డబ్బుకి ఆకర్షింపబడి సర్వకాల సర్వావస్థల యందూ ఓ పది మంది స్టూడెంట్సు వంది మాగధుల్లా అతన్ని వెన్నంటి వుండేవారు ఆనంద్ లెక్చరర్స్‌కి పీఠం ఎత్తు విలువ ఇచ్చేవాడు కాదు. ఆడపిల్లల్ని ఏకరీతిగా ఏడిపించి "టీజింగ్" చేసేవాడు అదో పెద్ద "క్రెడిట్"గా భావించేవాడు కొంత మంది అమ్మాయిలు ఆనంద్ వ్యామోహంతో అతని వెంట తిరిగిన సంఘటనలు కూడా లేకపోలేదు

కాని మంజుల అతను కనిపిస్తే చిరాకుతో ముఖం తిప్పుకునేది జులాయిగా తిరుగుతూ రౌడీయిజం చేసే మగవాళ్ళంటే ఆ అమ్మాయికి అసహ్యం

క్లాసులో కూడా ఆనంద్ డిసిప్లిన్‌గా ఉండేవాడు కాదు

ఒక ప్రక్క 'డయాస్' మీద లెక్చరర్ పాఠం చెపుతున్నా ఆనంద్ తన ధోరణిలో ఆడపిల్లల్ని ఏడిపించేవాడు. కాయితం బాణాలు కట్టి ఆడపిల్లల ఒడల్లో గుచ్చుకునేలా గాల్లో విసిరేవాడు ప్రేమలేఖలు పంపేవాడు.

అతని డబ్బుకి రాజకీయ పలుకుబడికి దడిసి లెక్చరర్స్ చూసీచూడనట్లు వుండి అరుదుగా

మెత్తగా మందలించే వారు

ఏ రోజూ ఆనంద్ శ్రద్ధగా లెక్చర్ విన్న సందర్భం లేదు

అయినా అతడు ప్రతిఏటా మంచి మార్కులతో పరీక్షలు పాస్ అవుతూనే వున్నాడు

బి కాం ఆఖరి సంవత్సరంలో వుండగా ఒక రోజు ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో మంజుల కాలేజీకి వస్తోంది

ఆ రోజు ఆ అమ్మాయి పుట్టినరోజు

లేత గులాబీ రంగు వీఫాన్ చీర కట్టుకొని అద్దాలు కుట్టిన చోళీ వేసుకుంది


తలంటుకుని రెండు జడలు అల్లుకుని ఒక జడనిండా గులాబీ పూలచెండు పెట్టుకుంది

ఫ్రెండ్సుకివ్వాలని ఒక చిన్న డబ్బా నిండా స్వీట్లు నింపి తల వంచుకుని రోడ్డు వారగా తన మానాన తను నడుస్తూ కాలేజీకి వస్తూంది.

కాలేజీ బిల్డింగ్ ఇంకొక పదిగజాల దూరంలో వుందనగా మెరుపు వేగంతో ఆనంద్ తన మోటార్ సైకిల్ మీద దూసుకుంటూ వచ్చి ఆమెకి "డాష్" ఇచ్చినంత పని చేసి. సుతారంగా ఆమె పయిట చెంగులాగి తిరిగి మెరుపులా అదేవేగంతో బైక్‌పై దూసుకుపోయ్యాడు

అనూహ్యమైన అతడి చర్యకి అప్రతిభురాలయిన మంజుల తూలిపడబోయి అతి కష్టం తో నిలదొక్కుకుంది

భుజం మీంచి జారి నేలమీద జీరాడుతున్న పయిటని గభాల్న తీసి తిరిగి భుజం చుట్టూ కప్పుకుంది



ఆమె చేతిలోని బుక్సు, స్వీట్సు అన్నీ పక్కన నేలమీదపడి మట్టిపాలు అయ్యాయి

కన్ను మూసి తెరిచినంత రెప్పపాటుకాలంలో ఆ దుర్ఘటన జరిగిపోయింది

ఆనంద్ విలాసంగా ఈలవేస్తూ ఎంత వేగంతో బైక్" మీద ఆమెని "డాష్" ఇవ్వాకో తిరిగి

అంతే వేగంతో దూసుకు పోయ్యాడు

అతని చర్యకి హర్షధ్వానాలూ వెలిబుచ్చుతూ "బ్రేవ్... ఆనంద్... బ్రేవ్" అంటూ అతన్ని వెన్నంటి వస్తున్న పదమంది మిత్రబృందం నవ్వుతూ కేరింతలతో ఈలలు చప్పట్లు మ్రోగించారు

నడిరోడ్డున తనకి జరిగిన అపరాభవానికి మంజుల మనసు చచ్చి నట్లుగ అయ్యింది. రౌద్రంగా శరీరంలోని రక్తం అంతా మొఖంలోకి చిమ్మింది

ఆ అవమానానికి రోషంతో మనసంతా వుడికి నట్లు అయ్యింది.

కాలేజీకి వస్తున్న మరి కొందరు అమ్మాయిలు గబగబా ఆమె దగ్గరికి వచ్చి ఓదార్పుగా అనునయించారు నేలపాలయిన ఆమె పుస్తకాలు తీసి అందించారు

అపరాభవానికి మంజుల తొకతొక్కిన తాచులా అయ్యింది

మహంకాళిలా హుంకరిస్తూ బుసలు కొట్టే సర్పంలా వెయిటింగ్ రూమ్‌లోకి వచ్చింది

అప్పటికీ ఆ వార్త కాలేజీ అంతా పాకిపోయి వి అమ్మాయి లందరి వదనాలు జేవురించాయి

ఆఖరి సంవత్సరం క్లాసులు ఆరంభంఅయ్యాక ఆనంద్ దుష్ప్రవర్తన మరీ హద్దుమీరిపోయింది ఎందరో అమ్మాయిల్ని అతను అనేక రకాల అవమానాలు చేస్తున్నాడు

ఆనాటి దుర్ఘటనతో ఆడపిల్లలందరిలో అగ్ని ప్రజ్వరిల్లినట్లు ఆత్మాభిమానం తల ఎత్తింది

"...అసలు ఏమిటి వీడి జులుం?

వీడి ఆగడాలు సహించవలసిన అగత్యం ఏమిటి?

మొన్న రేఖని జడపట్టి లాగాడు.

సులోచనకి చాలా అసభ్యంగా ప్రేమలేఖ వ్రాశాడు

సుధారాణిని "రాత్రికి వస్తావా?" అని అడిగాడు ఇంకా ఇలా ఎందరో ఎన్నో?

ఈ కాలేజిలో చదివే అమ్మాయిలందరూ "తన మేనత్త కూతుళ్ళు" అనుకుంటున్నాడా ఇష్టం వచ్చినట్లు సరసాలాడ్డానికి?

అసలు ఏమిటి వాడి గొప్పతనం?

ఈ రోజు ఏదో ఒకటి తేలిపోవాలి!"...

అమ్మాయిలందరూ నిప్పులు కక్కారు.

మంజుల కన్నీళ్ళతో తనకి జరిగిన అవమానాన్ని వివరించుతూ ప్రిన్సిపాల్‌కి రిపోర్టు వ్రాసింది

ఆడపిల్లల దరా సంతకాలు చేశారు

సరాసరి ప్రిన్సిపాల్ గదికి వెళ్ళి రిపోర్టు అందించి కన్నీటితో జరిగింది వివరించారు

తక్షణం తమకి న్యాయం జరిగేలా చూడాలని ప్రిన్సిపాల్‌గారు ఆచర్య తీసుకోకపోతే డి.డి.ఒ.కి కలెక్టరుకి ఆ రిపోర్టులు పంపిస్తామని స్థానికంగా వున్న తక్కిన కాలేజీ హైస్కూలు విద్యార్థినల్ని కూడేసుకుని స్ట్రైక్ చేస్తామని నిక్కచ్చిగా చెప్పారు

రిపోర్టు చదివి తలెత్తిన ప్రిన్సిపాల్‌గారికి వాళ్ళంతా ఆడపిల్లల్లా కాక అపర కాళికల్లా కనిపించారు

ఒక గంటలో "అసెంబ్లీ" ఏర్పాటు చేస్తానని వాళ్ళందర్ని శాంత పరిచి తిరిగి వెయిటింగ్ రూమ్‌కి పంపారు

డిగ్రీ ఆఖరి సంవత్సరం పరీక్షలు చూడబోతే ఇంకొక రెండు నెలల్లో వున్నాయి

ఈ సమయంలో స్ట్రైకు ఏమిటి?

విద్యార్థుల భవిష్యత్తు ఏమి కాను?



షేక్

"ఏమిటా బస్సలా విపరీతంగా షేక్ అవుతూ వెళ్తోంది, రోడ్డు సరిగ్గా లేదా?" అడిగాడు ప్రసాద్.

"అదేంకాదు. ఇది డిస్కో ఎక్స్‌ప్రెస్" అన్నాడు కృష్ణ.

-సి రామచంద్రరావు (రాజమండ్రి)

కాలేజి ప్రిస్టేజి" ఏమి కాను?

ఆనంద్‌ని మిత్రుల్ని పిలిపించాడు

అతని తండ్రికి తాతగారికి పర్సనల్‌గా ఫోను మాట్లాడి పరిస్థితి వివరించాడు.

గోటితో పొయ్యే దానికి గొడ్డలి వస్తేనంటే ఆనంద్ ఆడపిల్లలకి అపాలజి చెప్పటం ఎంతో ఉత్తమం అని సూచించాడు ప్రిన్సిపాల్‌గారు

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నించో బోతున్నా తాతగారు ఈ పరిస్థితిలో మనవాడికి ఎగైనస్టుగా స్ట్రైక్ ఏమిటి?

దాదాపు ఒక అరగంటపైగా తండ్రి, తాతగారు ఆనంద్‌కి ఫోనులో ఏం మాట్లాడారో, ఎలా నచ్చచెప్పారో తెలియదు

కాని "అసెంబ్లీ"లో ఆనంద్ కుమార్ మంజులని "అపాలజీ" చెప్పుకున్నాడు

కుంభవృష్టి కురిపిస్తామనుకున్న కారుమబ్బులు చల్లగాలి తాకి దూదిపింజల్లా విడిపోయినట్లు-

ఉద్రిక్త వాతావరణం చల్లబడి మధ్యాహ్నం క్లాసులు యధావిధిగా జరిగాయి

సూర్యకిరణం సోకిన కమలాల్లా అమ్మాయిల వదనాలు కలకలలాడాయి!

మంజుల గర్వంగా తల ఎగరేసింది!

* * *


ఆ తరువాత రెండు నెల్లకి పరీక్షలు ముగియటంతో ఎవరి మానాన వాళ్ళు విడిపోయ్యారు.

కాల గర్భంలో ఆరు సంవత్సరాలు గడిచి పోయ్యాయి.

కాని విధి వక్రించి మంజుల అదృష్టం మాత్రం తల్లక్రిందులు అయ్యింది

మంజుల డిగ్రీ అయ్యాక ఆమె తండ్రి కుమార్తె పెళ్ళి ప్రయత్నాలు మొదలు పెట్టాడు

ఒకసారి ఆ పని మీదే ప్రక్క వూరికి వెడు



కుంటే ఆక్సిడెంటుకి గురి అయి హఠాత్తుగా అక్కడికక్కడ మరణించాడు

ఆ విషాదానికి తట్టుకోలేక మంజుల తల్లి గుండె జబ్బుతో మంచం పట్టింది.

ఇద్దరు చెల్లెళ్ళు తమ్ముడు లోకం తెలియని పసివాళ్ళు.

ఇంటికి పెద్ద కూతురుగా ఆ కుటుంబ బరువు బాధ్యతలు మంజుల భుజాలపైపడ్డాయి చక్కగా పెళ్ళి చేసుకుని అత్తవారింటికి వెళ్ళాల్సిన ఆమె కుటుంబ భారాన్ని ఎత్తవల్సి వచ్చింది గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగాల వేటలో విసిగి పోయింది మంజుల.

ఆఖరికి గత్యంతరం లేక ఒక చిన్న కాన్వెంటు స్కూల్లో టీచరుగా కుదురుకుంది.

రెండు వందల పాతిక్కి సంతకం పెట్టించుకుని [illegible] నలిగినవి చేతిలో పెడతాడు ప్రిన్సిపాల్

ఆ కాస్త సంపాదన ఎటూ చాలదు

అలాగే అప్పులతో అవస్థలతో రోజులు నెట్టుకొస్తూంది మంజుల

పదిహేను రోజుల క్రితం స్థానికంగా వున్న ఒక పెద్ద కంపెనీలో మూడు పోస్టులు ఖాళీగా వున్నాయని అప్లికేషన్లు కోరుతూ పేపర్లో ప్రకటన పడింది

అలవాటు ప్రకారం మంజుల అప్లికేషన్ పడేసింది నిరాశక్తంగా ఆ ఉద్యోగం వస్తుందన్న ఆశ ఏ కోశానా లేదు.

అయితే ఆ బ్రాంచి చీఫ్ ఇంటర్వ్యూస్ చేసే అధికారి ఆనంద్‌కుమార్ అని తెల్సింది. వివరాలు సేకరించగా ఆరు సంవత్సరాల క్రితం తనతో కల్సి చదువుకున్న ఆనంద్‌కుమార్ ఇతను ఒక్కరే అని తేలింది

ఆ క్షణం...మంజులకి ఎంత ఆనందం అనిపించిందో అంత నిర్వేదం కలిగింది.

చిన్న "ఆశ" తలఎత్తి మరుక్షణం అణగారి పోయింది.

చప్పున "గతం" జ్ఞాపకం వచ్చింది

ఆనాడు అతనిచేత పదిమంది ముందు తనని "అపాలజీ" చెప్పించుకుంది.

అతని "అహం" మీద దెబ్బ తీసింది

ఈరోజు తిరిగి తన బ్రతుకు అతని కాళ్ళదగ్గరకే వచ్చింది.

ఇంత జరిగాక అతను తిరిగి తనకి సహాయపడతాడా?

పాతపగలు మర్చిపోకుండా వుంటాడా?

ఆలోచించిన కొద్దీ మంజుల మనసంతా నిరాశ ఆవరించింది

నిజానికి అందులో తన తప్పు మాత్రం ఏముంది?

నడిరోడ్డున ఒక ఆడపిల్లని అతను అలా టీజింగ్ చెయ్యటం మాత్రం తప్పుకాదూ?

"ఆత్మాభిమానంగల ఆడపిల్లకి అలాంటి అవమానాలు ఎంత మానసిక క్షోభ?"

మంజులకి ఇంకొకరకమైన ఆలోచన కూడా వచ్చింది.

ఆనంద్ అప్పుడు దుందుడుకు యువకుడు విచక్షణ సంతరించుకోలేదు

కాని ఇప్పుడు అలా కాదుకదా?

బాధ్యతాయుతమైన అఫీసరు.

"ఏది మంచి– ఏది చెడు?" అని యోచించగల సమర్థుడు.

అతనికి అనాటి తనపై పగ రానూ రాక పోవచ్చును గదా? తన దుస్థితి విని జాలిపడి తనకి తప్పక సహాయపడవచ్చును కదా?" అనిపించింది మంజులకి

ఆ చిన్న ఆలోచనతో ఆమెకి ఉత్సాహం వచ్చింది.

అలా అని పర్సనల్‌గా వెళ్ళి పలకరించే ధైర్యం కూడా కలగలేదు

ఇక్కడ ఆత్మాభిమానం అని పెట్టుకుని కూర్చుంటే తన లాంటి ఆడపిల్లకి బ్రతుకు గడవదు. ఈ చాలీచాలని సంపాదన, అప్పులు, ఆర్థిక ఇక్కట్లు, రోగాలు, ఛీత్కారాలు... తెల్లారిలేస్తే బ్రతుకంతా సమస్యల వలయం నిత్య సమరం.

తండ్రి చనిపోయిన తరువాత గత ఐదు సంవత్సరాలుగా ఈ రకమైన ఈతిబాధల జీవన పోరాటంతో అలిసిపోయింది ఇంక తనవల్ల కాదు అనిపించింది మంజులకి

అందుకే ఆత్మాభిమానాన్ని తీసి పక్కకి పెట్టి తన దుస్థితి వివరిస్తూ. తన చిన్ననాటి పరిచయాన్ని జ్ఞాపకంచేస్తూ ఆనంద్‌కి పర్సనల్‌గా ఒక ఉత్తరం వ్రాసింది

భగవంతుడి కృపవల్ల అతని మనసు మారి తనపై జాలిపడితే ఆ కంపెనీలో తనకి ఉద్యోగం వస్తుంది నెలనెలా ఆరువందల పైచిలుకు జీతం వస్తుంది వున్నంతలో తన కష్టాలు గట్టెక్కుతాయి అని ఆశించింది

అతనికి ఉత్తరం అయితే వ్రాసింది

కాని అతన్నుంచి అంత తొందరగా అంత సహృదయంగా జవాబు వస్తుందని మాత్రం అనుకోలేదు మంజుల

కాని వచ్చింది

ఉత్తరంతోపాటు ఉద్యోగం కూడా వచ్చేసరికి ఆనందం అనిపించింది మంజులకి

* * *

ఆ మర్నాడు సాయంత్రం ఆరుగంటల



సహజం

"నువ్వు భారత పౌరుడుగా సహజంగా పుట్టావా?" అడిగాడు పాస్‌పోర్టు ఆఫీసర్ శంకర్‌ని.

"లేదండి, ఆపరేషన్ చేసి బయటికి తీశారు..." అన్నాడు శంకర్.

-కె. రాధాకిషన్‌రావు (నకిరేకల్)

మోడల్ జయబాబు



ప్రాంతంలో ఆనంద్ క్వార్టర్సుకి వెళ్ళింది మంజుల.

చిన్న చుక్కలున్న లేత ఆకుపచ్చరంగు కాటన్ చీరలో సింపుల్‌గా ముస్తాబయ్యింది

మనసంతా ఒకవిధమైన ఉద్వేగం... అలజడి...

ఆశ నిరాశల మధ్య బ్రతుకు పూగిసలాట!

"ఆనంద్ ఏం మాట్లాడతాడు?

నిజంగా తనకి సహాయం చేస్తాడా?

ఆ రోజుల్ని జ్ఞాపకంతెచ్చి తనని హీనంగా చూడడుకదా? తన లేమిని అవహేళనచెయ్యడు కదా?

మంజుల వెళ్ళేసరికి ఆనంద్ ఆమెకోసమే ఎదురుచూస్తున్నాడు

చిన్న చెక్స్‌వున్న సిల్కు లుంగీ అలాంటిదే షర్టు ధరించాడు

మంజుల్ని ఆప్యాయంగా ఆదరించి అభిమానంగా పలకరించాడు. చక్కగా అతిథిమర్యాదలు చేశాడు. దాంతో మంజులకి ధైర్యం వచ్చింది.

మనసువిప్పి కన్నీటితో తన కుటుంబ పరిస్థితి వివరించింది. ఎలాగైనా ఆ ఉద్యోగం తనకి వచ్చేలా సహాయపడమని అర్థించింది

అంతా నిర్మలంగా విని ఒకేఒక్క చిన్నమాట అన్నాడు ఆనంద్.

"మంజులా! నేను తల్చుకుంటే ఈ ఉద్యోగం నీకు రావటం ఏమంత కష్టంకాదు. ఈ కంపెనీ నిలబడటానికి కారణం మా తాతగారు ఈ కంపెనీలో మా నాన్నగారికి షేర్లు వున్నాయి. నేను ఈ బ్రాంచికి చీఫ్‌ని... నీకు తప్పకుండా ఈ ఉద్యోగం వచ్చేలా చూస్తాను కాని..."

"......!?"

"మంజులా! కడుపులో ఒకటిపెట్టుకుని పైకి ఒకటి చెప్పటం నాకు చేతకాదు. నువ్వు ఏమనుకున్నా సరే... నా మనసులోమాటని సూటిగా చెప్తాను..."

"........!?"

"కొంతమందిని చూస్తే ఎందుకు ప్రేమకలుగుతుందో... వారి కొంతమందిని చూస్తే అకారణంగా ఎందుకో ద్వేషం రగులుతుందో... అంతా మనకి తెలియకుండానే జరిగిపోతుంది. ఆ రోజుల్లోనే నాకు నువ్వంటే ఎందుకో అనురాగం ఏర్పడింది అది ఇంకా అలాగే వుంది. ఈరోజున అవకాశం వచ్చింది కాబట్టి అడుగుతున్నాను. నాకు నువ్వు కావాలి"

"........!?" కంపించింది మంజుల

"ఎస్.. ఐ వాంట్ యూ..." మత్తుగా ఆమె కళ్ళల్లోకి చూసి సమ్మోహనంగా నవ్వాడు ఆనంద్

"......"

మంజులకి ఏడుపు వచ్చింది అయినా తమాయించుకుంది ఒక్కసారి శిఖరాగ్రానికి తీసుకెళ్ళి అక్కడ్నుంచి క్రిందకి తోసినట్లు వుంది ఆమె పరిస్థితి.

ఒకప్రక్క జీవితాన్ని నడిపించగల మంచి ఉద్యోగం ఆరువందల పైచిలుకు జీతం గుండెజబ్బుతో మంచంపట్టిన తల్లికి వైద్యం చేయించవచ్చు చెల్లెళ్ళకి తమ్ముళ్ళకి కడుపునిండా తిండి పెట్టవచ్చు తను కాస తేలిగ్గా వూపిరిపీల్చుకోవచ్చు

కాని యజ్ఞం చెయ్యబోయి చెయ్యికాల్చుకున్నట్లు తన బ్రతుకు..

అలా అని ఈ అవకాశాన్ని వదులుకోగలదా?

ముందుపాట






గొడవ

"నేను చేసే కూరలు బాగోడంలేదని ఒకటే గొడవనుకో..." అంది కాయారు.

"ఎవరు? మీ వారా? పిల్లలా?" అడిగింది వెంకమ్మ

"కాదు, ముష్టివాడు..." అంది కాయారు.

(ఎ. నాగమల్లేశ్వరరావు మచిలీపట్నం)

పగలంతా పిల్లలతో అరిచి అరిచి కంఠశోష పెడితే నెలకి రెండువందలు సంపాదన ఈ ఐదు సంవత్సరాలుగ తనలోని శక్తంతా ధారపోస్తూ ఎంత యాతన అనుభవిస్తూంది?

"మంజూ..."

వులిక్కిపడి తలఎత్తింది మంజుల

ఆనంద్ ఆమె రెండు భుజాలమీద బరువుగా చేతులు ఆన్చి ఆమె కళ్ళల్లోకి గుచ్చిచూస్తూ అడుగుతున్నాడు.

"మంజూ... చెప్పు? ఎగ్రీ?"

ఆమె తలవంచుకుంది

ఆమె పెదాల మధ్య విరిసీ విరియనట్లు నిర్బంధంగా ఒక బలవంతపు నవ్వు...

అమావాశ్య చీకటి రాత్రిలో ఒక చిన్న నక్షత్రం గుడ్డిగా మిణుకినట్లు... ఆ నవ్వు...

* * *

సరిగ్గా ఇది జరిగిన నాలుగురోజుల తరువాత ఊరిచివర శివాలయం ప్రక్కన కోనేటిలో 'మంజుల' శవం వికృతంగా వుబ్బి తేలింది

అంతకుముందురోజే కంపెనీలో ఇంటర్వ్యూస్ జరిగాయి.

కాని...

మంజులకి ఆ ఉద్యోగం రాలేదు

కేవలం ఆనంద్ తన పాతపగ చల్లార్చుకుందుకు ఆడిన నాటకంలో ఆమె ఒక పూరవిక్షిమ.

నేడు అబలలపై జరుగుతున్న ఎన్నోరకాల ఆక్రమాలకి, అత్యాచారాలకి దోపిడీలకి ఆమె ఒక చిన్న ఉదాహరణ మాత్రమే?

కాదనగలమా?